క్లుప్తంగా

టీడీపీ కనుమరుగు..

● మంత్రి బొత్స సత్యనారాయణ



సాలూరు: ప్రస్తుత పరిస్థితుల్లో 2024లో టీడీపీ గెలిచే పరిస్థితి లేదని, దీంతో ఆ పార్టీ కనుమరుగు కాక తప్పదని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సాలూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసిన వారే నాయకులుగా నిలబడతారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులు జన్మభూమి కమిటీల ప్రజలను వేధించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులు, డ్వాక్రా మహిళలు, తదితర అన్నివర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. స్కిల్ స్కామ్‌లో ప్రజాధనం దోచుకున్నందుకే చంద్రబాబును అరెస్ట్ చేశారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.

ప్లాస్టిక్ నిషేధాన్ని అతిక్రమిస్తే చర్యలు

● మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు



పార్వతీపురం టౌన్: ప్లాస్టిక్ నిషేధాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధాన్ని అతిక్రమిస్తే అపరాధ రుసుముతో పాటు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ నిషేధంపై వ్యాపారస్తులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్లీన్ పార్వతీపురంగా తీర్చిదిద్దేందు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

సూర్యపీఠంలో మన్యుసూక్త పారాయణం



సూర్యపీఠంలో పూజలు చేస్తున్న వేమకోటి నరహర శాస్త్రి

పార్వతీపురంటౌన్: పట్టణ శివారులో గల సూర్యపీఠంలో ఆదివారం ప్రయుక్త సౌరదీక్షలో సౌర్యనమస్కారాలు, సౌర హోమం, సుదర్శన హోమం, ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం, మిత్ర రవి సూర్య భాను ఖగపూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సంవృత అర్క భాస్కర దేవతలకు పూజలు నిర్వహించారు. అలాగే మన్యుసూక్త పారాయణాన్ని వేమకోటి నరహర శాస్త్రి ఆధ్వర్యంలో జరిగింది.


పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

గుమ్మలక్ష్మీపురం: ఇంటర్మీడియట్ పరీక్షలో ఫెయిలైన వారితో పాటు డిస్కంటిన్యూ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం నవంబర్ 30 వరకు గడువు పొడిగించిందని గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి కంపార్ట్‌మెంట్ ప్రస్తావన లేకుండా రెగ్యులర్ సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం మన్యం జిల్లా అధ్యక్షుడు పల్ల సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న పీజీ హెచ్‌ఎంలు, డిప్యూటీ డీఈఓ పోస్టులను ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓకు విజ్ఞప్తి చేశారు.

గొట్టివలసలో ఏనుగుల సంచారం



గొట్టివలసలో సంచరిస్తున్న ఏనుగులు

గరుగుబిల్లి: మండలంలోని గొట్టివలసలో ఏనుగులు సంచరిస్తున్నాయి. గత వారం రోజుల నుండి జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో సంచరించిన ఏనుగులు ఆదివారం గొట్టివలస, గరుగుబిల్లి , దళాయివలస, పెద్దూరు తదితర గ్రామాల పరిధిలో దర్శనమిచ్చాయి. గ్రామంలో గల పొలాలలో సంచరించి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఏనుగులు ప్రధాన రహదారికి ఆనుకొని సంచరిస్తుండటంతో ప్రజలు రాకపోకలు చేసేందుకు భీతిల్లుతున్నారు. ఏనుగులను ఈ ప్రాంతం నుండి తరలించేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

మహిళలకు అండగా ఉండడమే కర్తవ్యం

● ఎమ్మెల్యే అలజంగి జోగారావు



మహిళలకు చీరలు, ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా మహిళలకు అండగా ఉండడమే తన కర్తవ్యమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు సీతానగరం మండలంలోని పెదంకలాంలో ఎంపీపీ బి.రమణమ్మ, సర్పంచ్ బి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సొంత నిధులతో సమకూర్చిన చీరలు, నగదు మహిళలకు శనివారం రాత్రి వితరణ చేశారు. ఈ సందర్భంగా 360 మందికి చీరలు, రూ.500 వంతున అదజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడమే కాకుండా మహిళలకు ఏటా పండగదినాలను పురస్కరించుకుని తన వంతు సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కోవిడ్ సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబాన్ని పరామర్శించి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తనవంతుగా నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందచేశానని గుర్తుచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, స్థానిక ఉపసర్పంచ్ జె.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి. చిట్టిరాజు, వెంపలి గుర్రాజు, కృష్ణారాయపురం సర్పంచ్ జి.అన్నంనాయుడు, మాజీ సర్పంచ్ ఆర్.అప్పలనాయుడు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు పి.బలరాంనాయుడు, విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రయూనియన్ ప్రధాన కార్యదర్శి బలగ సాయి కృష్ణ, వై.గోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరుకు ఆర్‌ఓఆర్ పనులు పూర్తి

● తహసీల్దార్ ఎన్వీ రమణ



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎన్వీ రమణ

సీతానగరం: జగనన్న 'భూ' హక్కు, 'భూ రక్ష రీ సర్వే కార్యక్రమంలో భాగంగా సెకెండ్ ఫేజ్‌లో ఆర్‌ఓఆర్ సర్వే పనులు నెలాఖరు నాటికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ ఎన్వీ రమణ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మండలంలో జరుగుతున్న 'రీ' సర్వే పనులపై నిర్దేశించిన వీఆర్వోలతో కార్యాలయంలో రీ సర్వే డీటీ చిట్టెమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని సెకెండ్ ఫేజ్‌లో 25 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ చేయాల్సి ఉండగా 20 గ్రామాల్లో స్టోన్ పూర్తయిందన్నారు. మూడో విడత రీసర్వే చెయ్యాల్సిన గ్రామాల్లో సర్వే చేయ్యాల్సిన సిబ్బంది, రైతులకు గ్రామాల్లో రామమందిరాల వద్ద అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిరాయితీ భూములు, ప్రభుత్వ భూముల వివరాలను రికార్డుల్లో పరిశీలించామని, భౌతికంగా ఫీల్డ్ సర్వే చేయడానికి సోయవారం నుంచి మండల సర్వేయర్ ఆధ్వర్యంలో సచివాలయాల సర్వేయర్లు గ్రామాల్లోకి వస్తారని తెలిపారు.

సాగునీరు అందక రైతుల ఆందోళన



నారన్నాయుడువలస వద్ద నీరులేని కాలువ

బలిజిపేట: మండలంలోని నారన్నాయుడువలస వద్ద ఉన్న నెమలాం-నీలాయివలస బ్రాంచి కాలువకు తోటపల్లి కాలువ నీరు రాకపోవడంతో సుమారు 5వేల ఎకరాల పంటకు నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నీరు వదలమని అధికారులను పలు పర్యాయాలు కోరినా పట్టించుకోవడం లేదని, దీంతో చేతికి అంది వచ్చే పంటకు నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని నారన్నాయుడువలస, గలావల్లి, శ్రీరంగరాజపురం రైతులు వాపోతున్నారు. నెమలాం-నీలాయివలస బ్రాంచి కాలువకు అనుసంధానంగా బలిజిపేట మండలానికి సంబంధించి గంగాడ, నారన్నాయుడువలస, శ్రీరంగరాజపురం, గలావల్లి, గేదెలపేట, కొత్తగలావల్లి గ్రామాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతున్నారు. పంట పొట్టదశలో ఉండడం, తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా సాగునీరు అవసరం ఉందని రైతులు వేడుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతుల మొరవిని సాగునీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై తోటపల్లి కాలువ ఏఈఈ విశ్వేశ్వరరావును వివరణ కోరగా వారపుబందీ పద్ధతిన వచ్చేనెల 2వ తేదీ నుంచి నీరు విడుదల చేయనున్నామని రైతులు గమనించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ఎమ్మెల్యే దిశానిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే జోగారావు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డు ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయం కన్వీనర్లతో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత నాలుగున్నరేళ్ల పరిపాలన కాలంలో 99% హామీలను, ప్రతి ఒక్క కార్మికుడికి సంక్షేమ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వమని, అదేవిధంగా మరికొద్ది నెలలో సాధారణ ఎన్నికలు విచ్చేస్తున్న సందర్భంగా పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని కోరారు. పార్టీ కార్యక్రమాల్లో ఏ ఒక్కరూ అలసత్వం వహించరాదని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, స్థానిక కౌన్సిలర్ జయంతి, సచివాలయ కన్వీనర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరి యాత్రను విజయవంతం చేయాలి

సీతానగరం:పార్వతీపురం మన్యం జిల్లాలో సీపీఎం నిర్వహించే ప్రజారక్షణ భేరి రాష్ట్రబస్సు యాత్రను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మనాయుడు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో(రెండు రోజులు) సోమవారం జరగనున్న ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర మంగళవారం ఉదయ 9 గంటలకు సీతానగరం మండలానికి చేరుతుందని, యాత్రను పురస్కరించుకుని హనుమాన్ జంక్షన్ వద్ద రచ్చబండ సదస్సు జరుగుతుందన్నారు. రచ్చబండ సదస్సులో ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, ఆ పార్టీ రాష్ట్రనాయకులు ఎస్.పుణ్యవతి, సుబ్బరావమ్మ, పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ వేణు పాల్గొంటారని తెలియజేశారు. సదస్సుకు మండలంలోని ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆర్. ఈశ్వరరావు, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి గవర వెంకటరమణ పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో మంచినీటి పైప్‌లైన్

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో ఇటీవల ప్రారంభించిన ఇంటింటి కుళాయి పనులు శరవేగంగా చేసి నిర్వాహకులు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్ పవన్‌కుమార్ కోరారు. ఈ మేరకు లచ్చయ్యపేట గ్రామంలో రూ.15 లక్షలలో చేపట్టిన ఇంటింటి కుళాయి పనులు, లక్ష్మీపురంలో రూ.10 లక్షలతో చేస్తున్న అండర్‌గ్రౌండ్ ప్రధాన పైప్‌లైన్ పనులపై ఆదివారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీపురం, ఏగోటివలసలో ఇంటింటి కుళాయి పనులకు రూ.67 లక్షలు మంజూరైనా నిర్వాహకులు ముందుకు రాకపోవడం వల్ల నిధులు మళ్లిపోయాయన్నారు. రెండో విడతగా లక్ష్మీపురం గ్రామానికి రూ.10 లక్షలు మంజూరు చేయడంతో ప్రధాన పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. లక్ష్మీపురంలో నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేసి తాగునీరు నీరు సరఫరా చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఘనంగా నందెన్న ఉత్సవాలు



సీతానగరం: కృష్ణారాయపురంలో అఖండజ్యోతులతో పూజలందుకుంటున్న పార్వతీపరమేశ్వరుల



సీతానగరం: నిడగల్లులో కొలువైన నందీశ్వరునుపై అధిష్ఠించిన గౌరీదేవి, పార్వతీ పరమేశ్వరులు

సీతానగరం: హిందువులు ఆరాధ్యదైవంగా పూజించే గౌరీపౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకుని వాడవాడలా మహిళా భక్తులు అఖండజ్యోతులు వెలిగించి ఘనంగా పూజలు చేశారు. శనివారం సాయంత్రం ఉత్సవ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో సీతానగరం మండలంలోని గ్రామాల్లో మంటపాలపై నంది వాహనంపై పార్వతీపరమేశ్వర్లు గౌరీదేవి కొలువు దీరినప్పటికీ చంద్రగ్రహణం కావడంతో ఆదివారం ఉదయం వరకూ మంటపాలు మూసివేశారు. ఆదివారం ఉదయం సంప్రోక్షణ చేసిన అనంతరం భక్తులు పూజలు చేసి అఖండ జ్యోతులు వెలిగించారు. పాలవెల్లికి, పార్వతీపరమేశ్వరులకు ప్రీతికరమైన వివిధ రకాల పండ్లు వేలాడదీశారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు జానపగీతాలు ఆలపిస్తున్నారు.

పంచాయతీరాజ్ డీఈపై ఫిర్యాదు చేస్తా..

● కేరంగి సర్పంచ్ సోముల లచ్చయ్య



నిర్మాణం చేపట్టిన రహదారిని చూపిస్తున్న సర్పంచ్ సోముల లచ్చయ్య

పాచిపెంట: పంచాయతీరాజ్ డీఈపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని కేరంగి పంచాయతీ సర్పంచ్ సోముల లచ్చయ్య అన్నారు. మండలంలోని కేరంగి పంచాయతీ నందేడువలసలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, గ్రామంలో రెండు నెలల కిందట సుమారు రూ. 9.50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టానన్నారు. ఈ రహదారి పని వివరాలను ఎం.బుక్‌లో నమోదు చేయాలని పలుమార్లు ఇంజినీరింగ్ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. పర్సంటేజీ ఇస్తే బిల్లులు మంజూరయ్యేలా చూస్తానని, లేదంటే బిల్లుల చెల్లింపు నిలిపివేస్తానని డీఈ చిన్నంనాయుడు బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొరజన్ని సింహాచలంతో కలసి డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర దృష్టికి తీసుకువెళ్లానని, మంత్రి చెప్పినప్పటికీ కూడా ఎం.బుక్‌లో నమోదు చేయలేదన్నారు. ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అందుకే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. ఈ విషయమై డీఈ చిన్నంనాయుడు వద్ద సాక్షి ప్రస్తావించగా.. క్వాలిటీ చూసి బిల్లులు చెల్లిస్తానని చెప్పానే తప్ప ఎటువంటి డబ్బులు డిమాండ్ చేయలేదన్నారు.

దళితుల సమస్యకు శాశ్వత పరిష్కారం

పార్వతీపురం టౌన్: పురపాలక సంఘం పరిధిలోని 9, 10వ వార్డులలో గల దళిత ప్రజలకు శ్మశాన వాటికకు రోడ్డు, ప్రహరీ నిర్మాణం చేపట్టమని కొన్ని దశాబ్దాలుగా ఎంతోమంది ప్రజా ప్రతినిధులను, నాయకులను కోరుకున్నా పరిష్కారం కాని సమస్యకు ఎమ్మెల్యే జోగారావు పరిష్కారం చూపారు. కొత్తవలస రైల్వే స్టేషన్ పక్కన గల శ్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణం అనతికాలంలోనే పూర్తి చేయించి దళిత ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చి వారికి అండగా నిలిచారు. శ్మశాన వాటికకు వేసిన సీసీ రోడ్డును ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణం సైతం ప్రారంభించి త్వరలో పూర్తి చేయనున్నామని, వచ్చే నెల మొదటి వారంలో వీటిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ కో-ఆప్షన్ కౌన్సిలర్ మీరువ వెంకటరావు, ఏఎంసీ డైరెక్టర్ ఎ. జితేంద్ర, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బూరి కృష్ణ, చొక్కాపు శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు పంటలతో ఆరోగ్యం



ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇస్తున్న తిమోటిక్ లీడ్ కె.ప్రకాష్

కురుపాం: ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేసిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రకృతి వ్యవసాయం నార్త్ కోస్టల్ తిమోటిక్ లీడ్ కె.ప్రకాష్ అన్నారు. మండలంలోని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ మెంటార్స్‌కు ఏటీఎం మోడల్ సాగుపై ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.ప్రకాష్ మాట్లాడుతూ.. 20 సెంట్ల భూ విస్తీర్ణంలో 20 రకాల పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసుకోవచ్చన్నారు. ఆకుకూరలు, దుంపజాతులు, తీగ జాతులు, పండ్ల రకాలు వేసుకోవడం వలన ఒక కుటుంబానికి కావాల్సిన పౌష్టికాహారం లభిస్తుందని, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఈ విధానంలో 365 రోజులు పంటలు సాగు చేయవచ్చని, తద్వారా ప్రతీ నెల రూ.10 వేల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. అదేవిధంగా భూమిలో పోషక విలువలు పెరుగుతాయని, తెగుళ్లను తట్టుకొనే శక్తి కలిగి ఉంటుందన్నారు. ఆరు జిల్లాల పరిధిలో రైతులు ప్రకృతి విధానంలో సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రబంధకులు పి.షణ్ముఖరాజు, కన్సల్టెంట్ అనంతరామ్, దివ్య, మానస, మెంటర్స్, ఫార్మర్ సైంటిస్టులు పాల్గొన్నారు.

తెరుచుకున్న ఆలయాలు

గరుగుబిల్లి: చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం మూతపడిన ఆలయాలు ఆదివారం ఉదయం సంప్రోక్షణ అనంతరం తెరచుకున్నాయి. తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి, కోందడరామస్వామి ఆలయాల్లో సంప్రోక్షణ, సుప్రభాత సేవ, శాత్తుముర్రై, తీర్థగోష్ఠి తదితర పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు దర్శనాలకు విడిచిపెట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

భక్తుల పాలిట కల్పవల్లి మరియమాత



ప్రసంగిస్తున్న బిషప్ విజయకుమార్

గుమ్మలక్ష్మీపురం: మరియ మాతను ఆశ్రయిస్తే దేవుని దీవెనలు కలుగుతాయని శ్రీకాకుళం మేత్రాసనం బిషప్ రాయరాల విజయకుమార్ అన్నారు. మండలంలోని ఎల్విన్‌పేట పంచాయతీ ఎస్.కె.పాడు తిరుహృదయ దేవాలయంలో ఆదివారం సాయంత్రం పరిశుద్ధ మరియ పూజిత చివరి వార వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిషప్ విజయకుమార్ ప్రసంగిస్తూ.. సర్వ మానవుల పాపాలను పోగొట్టి సంరక్షించేందుకు లోక రక్షకుడైన క్రీస్తుకు జన్మనిచ్చిన మహాతల్లి మరియమాతను ఆశ్రయించిన భక్తులకు ఆమె చల్లని దీవెనలు లభిస్తాయన్నారు. క్రీస్తు చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలని సూచించారు. బైబిల్ గ్రంథానుసారంగా భక్తులు నడుచుకోవాలని కోరారు. ప్రార్థన, బైబిల్ పఠనం మన దినచర్యలో భాగం కావాలన్నారు. మన చుట్టూ ఉన్న వారితో ప్రేమ పూర్వకంగా నడుచుకోవాలని, పవిత్రమైన జీవితాన్ని గడపాలని వివరించారు. ఎస్.కే పాడు విచారణ కర్త ఫాదర్ చార్లెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫాదర్ డోమినిక్, ఫాదర్ అశ్విన్, ఫాదర్ విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన రాష్ట్రానికి అవసరం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ నాయకలు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి దిశానిర్దేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

కొమరాడ: పార్టీలకు అతీతంగా.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంను చేసేందుకు మనమంతా సమష్టిగా కృషిచేయాలని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పిలుపునిచ్చారు. కొమరాడలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లతో ఆదివారం సమావేశం నిర్వహించారు. నవంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమం అమలుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయంలో పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, జన్మభూమి కమిటీ సిఫార్సు లేనిదే పథకాలు అందేవికాదని, ఏదైనా ధ్రువపత్రాలు కావాలంటే మండల కార్యాలయం చుట్టూ ప్రదక్షిణాలు చేయాల్సి వచ్చేదని గుర్తుచేశారు. కానీ జగనన్న ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థతో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వచ్చి చేరుతున్నాయన్నారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయకుండా వారిని మోసం చేసిందని విమర్శించారు. పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతీ హామీని అధికారంలోకి వచ్చాక అమలు చేశారని గుర్తుచేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలు నిలుపుదల చేయకుండా కొనసాగించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేయడంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో రైతుభరోసా కేంద్రాలను నెలకొల్పినట్లు చెప్పారు. జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ఇంటింటికీ తెలియజేయాలని, మళ్లీ రాష్ట్రానికి జగనే ఎందుకు సీఎంగా కావాలో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మీ, మండల కన్వీనర్ డి.జనార్దనరావు, జిల్లా కార్యదర్శి శెట్టి మధుసూదనరావు, వైస్ ఎంపీపీలు నంగిరెడ్డి శరత్‌బాబు, కేంద్రక అన్నపూర్ణ, శివిని పీఏసీఎస్ అధ్యక్షుడు పప్పల గోపాలకృష్ణ, ఎస్సీ సెల్ కన్వీనర్ కైలాస్, ఎస్టీ సెల్ కన్వీనర్ చిన్నపుదొర, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇలా చేస్తే పంటలను కాపాడుకోవచ్చు

కురుపాం: ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరి, పత్తి పంటలు సాగు చేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనలు సలహాలు పాటించాలని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి.ఎస్.ఎస్.పాత్రో సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి, పత్తి పంటలు కీలక దశలో ఉన్నాయని, వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంటలు ఎండిపోకుండా రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వరి పంటలో ఎకరాకు 2 కిలోల చొప్పున 19:19:19, 13:0:45 మల్టీ-కే మందును లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలుపుకుని 14 నుంచి 16 ట్యాంకులు పిచికారీ చేసుకోవాలని సూచించారు. బెట్ట పరిస్థితిలో రసం పీల్చే పురుగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది కనుక వాటి నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములను లీటరు నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలన్నారు. పత్తి పంటలో యురియా 1.2 శాతం పిచికారి చేయడం ద్వారా నీటి ఎద్దడి నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. వీటితో పాటు సూక్ష్మపోషక ద్రావణం పిచికారి చేసుకుంటే పంటకు కావాల్సిన పోషకాలు అందుతాయని వివరించారు.

సాగునీరు అందించండి

పాలకొండ: వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున వరి పంటకు సాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.